క్లుప్తంగా

తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే



పమిడిముక్కల: స్థానిక మండల పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ తిరుమల వెళ్లారు. బుధవారం శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలోని ఐనంపూడి, కృష్ణాపురం, లంకపల్లి గ్రామాల్లో నిర్మించబోయే దేవాలయాలకు నిధులు మంజూరు చేయాలని కరుణాకర్‌రెడ్డిని కోరారని తెలిపారు.

వైఎస్సార్ సీపీ నేత మృతికి ఎమ్మెల్యే నివాళి

జుఝువరం(పామర్రు): గ్రామంలో పార్టీ అభివృద్ధికి కొలుసు గోవింద్ చేసిన కృషి మరువలేనిదని పామర్రు శాసన సభ్యుడు కైలే అనిల్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని జుఝువరం గ్రామంలో పార్టీ సీనియర్ నాయకుడు కొలుసు గోవింద్ (55) గుండెపోటుతో మంగళవారం రాత్రి మృతి చెందారు. ఆయనకు కుమారుడు ఉన్నారు. గ్రామంలో గోవింద్ మృతదేహాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. పుష్పమాలను వేసి నివాళులర్పించి, సంతాపాన్ని వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గోవింద్ పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనే వారని అన్నారు. మృతుని కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని అన్నారు. ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, గ్రామస్తులు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మృతుని కుటుంబాన్ని పరామర్శించిన వారిలో ఉన్నారు.

బాస్కెట్‌బాల్ పోటీల్లో విద్యార్థిని ప్రతిభ



గుడివాడ టౌన్: డాక్టర్ కేకేఆర్స్ గౌతమ్ స్కూల్ విద్యార్థిని బాస్కెట్‌బాల్ పోటీల్లో కాంస్యపతకాన్ని సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.సత్యారామ్ తెలిపారు. ఈనెల 11, 12 తేదీల్లో విజయవాడ లోని మేరీస్టెల్లా కళాశాలలో జిల్లా స్థాయి సీనియర్ ఇంటర్ బాలబాలికల బాస్కెట్‌బాల్ పోటీల్లో పాఠశాలకు చెందిన కె.కీర్తన ఛత్రియ కాంస్య పతకాన్ని సాధించారని తెలిపారు. ప్రతిభను సాధించిన క్రీడాకారిణి కీర్తన ఛత్రియ, కోచ్ మడకా సత్య అన్వేష్‌లను పాఠశాల యాజమాన్యం, పాఠశాల ప్రిన్సిపాల్స్ లక్ష్మీప్రసాద్, జ్యోతి, జబ్రీనాలు అభినందించారు.

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

ముదినేపల్లి రూరల్: పోషకాహారంతో గర్భిణులు, బాలింతలకు సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని ముదినేపల్లి సర్పంచ్ నిమ్మగడ్డ కై కమ్మ అన్నారు. పౌష్టికాహార వారోత్సవాల్లో భాగంగా స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారాన్ని బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళల ఆరోగ్య సంరక్షణకు సంబంధించి అనేక పథకాలు ప్రవేశపెట్టారన్నారు.
మండవల్లి: మండలంలోని లింగాలలో బుధవారం పోషకాహార మాసోత్సవం జరిగింది. సెక్టార్ సూపర్‌వైజర్ పి.కల్పవల్లి, ఏఎస్ఎంలు శైలజ, పి.విజయ, గర్భవతులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

చవితి పందిళ్ల ఏర్పాటుకు నిబంధనలు తప్పనిసరి

కైకలూరు: వినాయకచవితి సందర్భంగా ఏర్పాటు చేసే పందిర్ల విషయంలో పోలీసు నిబంధనలు కచ్చితంగా నిర్వాహకులు పాటించాలని పట్టణ సీఐ ఆకుల రఘు బుధవారం చెప్పారు. మండపాల ఏర్పాటుకు ఎస్ఐ ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు. 5 అంతకంటే ఎక్కువ మంది కమిటీగా ఏర్పడి వివరాలు సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు తెలపాలన్నారు. ప్రైవేట్, పంచాయతీకి సంబంధించిన స్థలాలలో విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే ముందుగా యజమాని, పంచాయతీ సమ్మతి తీసుకోవాలన్నారు. పలు నిబంధనలు వివరించారు.

నిర్మాణాలు వేగవంతం చేయండి

కైకలూరు: బ్యాంకులు అందిస్తున్న రుణాలతో గృహ నిర్మాణ లబ్ధిదారులు పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. కైకలూరు వైఎస్సార్ జగనన్న గ్రీన్ విలేజ్ లబ్ధిదారులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కేడీసీసీ బ్యాంకు రూ.2 లక్షల వ్యక్తిగత రుణాలు అందిస్తోందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గృహనిర్మాణశాఖ ఏడీ శేఖర్, కాంట్రాక్టర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

నూతన పింఛన్ల పండుగ

గుడివాడ టౌన్: ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి వారి సంక్షేమం కొరకు పనిచేసే నాయకుడు జగన్ మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ కృష్ణాజిల్లా వైద్య విభాగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మలిరెడ్డి రవి అన్నారు. స్థానిక నీలామహల్ రోడ్‌లోని అల్లంబడి సచివాలయ పరిధిలో మంజూరైన పింఛన్‌లను బుధవారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 34 సచివాలయాల పరిధిలో మొత్తం 254 నూతన పింఛన్లు మంజూరయ్యాయన్నారు. 33, 34 వార్డుల్లో 17 నూతన పింఛన్లు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జి సింగిరెడ్డి గగారిన్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వీరిశెట్టి నరసింహారావు, వైఎస్సార్ సీపీ నాయకులు నయనవరపు శేషుబాబు, రమణ కుమార్, లోయ రాజేష్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక 5వ వార్డు సచివాలయంలో నూతనంగా మంజూరైన 15 పింఛన్లను వార్డు ఇన్‌చార్జ్ వెంపల అప్పారావు, ఎ.మల్లేశ్వరరావు, కె. మహాలక్ష్మి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. స్థానిక బేతవోలులోని వడ్డెర వీధి సచివాలయంలో పోలాసి వాసుదేవరావు, వడ్డేపల్లి మురళి, చైతన్య సుధలు 29, 30వ వార్డులకు చెందిన 56 మందికి నూతన పింఛన్లు అందజేశారు.
మండవల్లి: మండవల్లి గ్రామ సచివాలయంలో వైఎస్సార్ పింఛను కానుక కింద మంజూరైన 14 మంది లబ్ధిదారులకు సర్పంచ్ మెండా రూన్సి బుధవారం పింఛనులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి నెలా లబ్ధిదారులకు పింఛను సొమ్మును వలంటీర్ల ద్వారా వారి ఇళ్లకే వెళ్లి సకాలంలో అందించేలా చర్యలు తీసుకున్నారన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు మెండా సురేష్, వార్డు సభ్యులు గుడివాడ మురళి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.
పామర్రు: స్థానిక గ్రామ పంచాయతీ 20వ వార్డు బాపూజీపేటలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. మండల ఆర్బీకే అధ్యక్షుడు ఆరుమళ్ల శ్రీనాద్‌రెడ్డి, 20వ వార్డు మెంబర్ కూతాడి శశిరేఖ, వైఎస్సార్ సీపీ యువ నాయకులు ఆరేపల్లి రాకేష్‌ల చేతుల మీదుగా పింఛన్లను అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, కోఆప్షన్ సభ్యులు ఎండీ హస్మతుల్లా, వార్డు మెంబర్ ఆరేపల్లి శ్రీహరి, మండల టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కానూళ్ల కిషోర్, పార్టీనేతలు ధనాల నాగేంద్ర, సజ్జ సుబ్రమణ్యం, ఏ రాంబాబు, వలంటీర్లు వీరంకి ఉషారాణి, పడమట హేమ పాల్గొన్నారు.



పామర్రులో లబ్ధిదారులకు పింఛన్ అందజేస్తున్న నాయకులు



గుడివాడలో పింఛన్లు పంపిణీ చేస్తున్న మలిరెడ్డి రవి, తదితరులు



కుదరవల్లిలో పింఛన్ అందజేస్తున్న ప్రజాప్రతినిధులు



పెదపాలపర్రులో పింఛను అందజేస్తున్న గంటా సంధ్య



మండవల్లి సచివాలయంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్ రూన్సీ, తదితరులు



మొవ్వలో పింఛన్లు పంపిణీ చేస్తున్న జిల్లా కో ఆప్షన్ సభ్యుడు, సర్పంచ్



వెంట్రప్రగడలో పింఛన్ పంపిణీ చేస్తున్న చీకుర్తి వరప్రసాద్ తదితరులు



దేవరపల్లిలో పింఛన్ లబ్ధిదారులతో జెడ్పీటీసీ రామ్మోహన్‌రెడ్డి, సర్పంచ్ వెంకటేశ్వరరావు

తోట్లవల్లూరు: వైఎస్సార్ పింఛన్ కానుక అవ్వా, తాతలకు ఎంతో అండగా నిలుస్తోందని జెడ్పీటీసీ సభ్యుడు జొన్నల రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని దేవరపల్లి పంచాయతీ కార్యాలయంలో కొత్తగా మంజూరైన వైఎస్సార్ పింఛన్లను బుధవారం ఆయన పంపిణీ చేశారు. సర్పంచ్ మరీదు వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ కొల్లి కిరణ్‌కుమార్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుభాష్‌కుమార్ పాల్గొన్నారు.

178 కొత్త పింఛన్లు మంజూరు..

మండలంలో ఇప్పటి వరకు 6645 పింఛన్ లబ్ధిదారులు ఉన్నారని, తాజాగా మరో 178 మందికి కొత్తగా వైఎస్సార్ పింఛన్ కానుక మంజూరైనట్లు ఎంపీడీఓ తుంగల స్వర్ణలత తెలిపారు. లబ్ధిదారులకు వలంటీర్లు పింఛన్ నగదు అందజేస్తారని ఆమె తెలిపారు.
గుడివాడ టౌన్(నందివాడ): నందివాడ మండలం కుదరవల్లి గ్రామంలో నూతనంగా మంజూరైన పింఛన్‌లను గ్రామ సర్పంచ్ వసంతుల సత్యవతి పంపిణీ చేశారు. స్థానిక సచివాలయ పరిధిలోని రెండు గ్రామాలకు చెందిన 20 మందికి నూతన పింఛన్లు బుధవారం పంపిణీ చేశారు. ఎంపీటీసీ గుజ్జుల చైతన్యజ్యోతి, సచివాలయ ఉద్యోగులు, పింఛన్‌దారులు పాల్గొన్నారు.
మండవల్లి: మండలంలోని కానుకొల్లు గ్రామంలో వైఎస్సార్ పింఛను కానుక కింద లబ్ధిదారులకు సర్పంచ్ నాగదాసి థామస్ పింఛనులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం పింఛనుదారుల ఆర్థిక సమస్యల నివారణకు పింఛను సొమ్ము ప్రతి సంవత్సరం పెంచి అందజేస్తోందన్నారు. మాజీ సర్పంచ్ పుట్టి సత్యనారాయణ, పాలకవర్గ సభ్యులు, విష్ణుమూర్తుల శ్రీను, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.
ముదినేపల్లి రూరల్: అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలకతీతంగా రాష్ట్ర ప్రభుత్వం సామాజిక పింఛన్లను అందజేస్తున్నట్లు హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య చెప్పారు. మండలంలోని పెదపాలపర్రులో నూతనంగా మంజూరైన సామాజిక పింఛన్లను బుధవారం లబ్ధిదారులకు అందజేశారు. ముదినేపల్లి సచివాలయం వద్ద సర్పంచ్ నిమ్మగడ్డ కై కమ్మ వైవాక సచివాలయం వద్ద సొసైటీ అధ్యక్షుడు పైడిపాటి వెంకటరమణ, చినకామనపూడిలో సర్పంచ్ చిట్టూరి నాంచారయ్య ఆధ్వర్యంలో నూతన పింఛన్లు పంపిణీ చేశారు.
మొవ్వ: మండల పరిధిలోని 16 సచివాలయాల్లో నూతనంగా మంజూరైన 235 ఫించన్లను ఆయా గ్రామాల ప్రజాప్రతినిధుల చేతుల మీదగా అధికారుల సమక్షంలో పంపిణీ చేశారు. మొవ్వ గ్రామంలోని రెండు సచివాలయాల పరిధిలో నూతనంగా మంజూరైన 47 ఫించన్‌లను జెడ్పీ కోఆప్షన్ సభ్యులు వేమూరి పరిశుద్ధరాజు, గ్రామ సర్పంచ్ తూము పూర్ణ చంద్రరావు చేతుల మీదగా అందజేశారు. వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్‌లు రాజశేఖర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.
వెంట్రప్రగడ (పెదపారుపూడి): మండలంలోని వెంట్రప్రగడ సచివాలయం కొత్తగా వచ్చిన పింఛన్లు పామర్రు మార్కెట్ యార్డు డైరెక్టర్ చీకుర్తి వరప్రసాద్, వైఎస్సార్ సీపీ నాయకులు చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈసందర్భంగ చీ కుర్తి మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కోసం పని చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అని కొనియాడారు. రెండు సచివాలయాల్లో సుమారు 31 మందికి కొత్త పింఛన్లు ఇచ్చారు. వింజరంపాడులో ఎంపీటీసీ మద్దాలి జ్యోతి, సర్పంచ్ కొమ్మ వెంకటేశ్వరరావు కొత్త పింఛన్లను పంపిణీ చేశారు.

అర్హతే ప్రామాణికంగా పింఛన్ల మంజూరు



పింఛన్లు అందజేస్తున్న సర్పంచ్‌లు కోట మణి రాజు, ఆముదాలపల్లి సుబ్రమణ్యం

పమిడిముక్కల: కుల, మత, పార్టీలకతీతంగా అర్హులందరికీ పింఛన్లు అందజేస్తున్నట్లు అగినపర్రు, మామిళ్లపల్లి సర్పంచ్‌లు కోట మణి రాజు, ఆముదాలపల్లి సుబ్రమణ్యం తెలిపారు. అగినపర్రు సచివాలయంలో బుధవారం అగినపర్రు, మామిళ్లపల్లి గ్రామాలకు నూతనంగా మంజూరైన పింఛన్లను పంపిణీ చేశారు. సచివాలయం పరిధిలో కొత్తగా 23 పింఛన్లు మంజూరయ్యాయని కార్యదర్శి అశ్విని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యలమంచిలి గణేష్, పార్టీ నాయకులు వీర్ల నాగేశ్వరరావు, వీరంకి వెంకటేశ్వరరావు, కుమేల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మండల క్రీడా పోటీలు

ముదినేపల్లి రూరల్: మండలంలోని ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల విద్యార్థులకు మండల స్థాయి క్రీడా పోటీలు బుధవారం ప్రారంభించారు. మండలంలోని గురజ జెడ్పీ హైస్కూల్లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పోటీలు జరిగాయి. వాస్తవానికి ఈ పోటీలు ముదినేపల్లి జెడ్పీహైస్కూల్లో సోమ, మంగళవారాల్లో జరగాల్సి ఉండగా భారీ వర్షాల వల్ల వాయిదా వేసి బుధవారం నిర్వహించారు. వాలీబాల్, త్రోబాల్, షటిల్, బాల్‌బ్యాడ్మింటన్, ఖోఖో వంటి పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను నియోజకవర్గ పోటీలకు ఎంపిక చేస్తామని నిర్వాహకులు తెలిపారు.

దివ్యాంగులకు ‘ఉపాధి’ శిక్షణ

గుడివాడ టౌన్: డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉపాధి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఏరియా మేనేజర్ జయ గణేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 1వ తేదీ నుంచి విజయవాడలో ఈ తరగతులు ప్రారంభిస్తారని 18 నుంచి 35 సంవత్సరాలు వయస్సు గలిగి 10వ తరగతి, ఇంటర్, డిప్లమా, ఏదైనా డిగ్రీ అర్హత గలవారికి ఉచితంగా శిక్షణ ఇస్తామన్నారు. శిక్షణా సమయంలో వసతులు కూడా ఉచితంగా కల్పిస్తామని పేర్కొన్నారు. వివరాలకు 7331149646 నంబరులో సంప్రదించాలని కోరారు.

84 పశువులకు వైద్య పరీక్షలు



నిమ్మకూరు (పామర్రు): మండల పరిధిలోని నిమ్మకూరు గ్రామంలోని వెటర్నరీ వైద్యశాలలో దాత సూరపనేని వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం కుమారుడు చంద్రశేఖర్‌రావు సౌజన్యంతో బుధవారం ఉచిత పశువైద్యశిబిరం నిర్వహించారు. తొలుత ఈ శిబిరాన్ని పామర్రు ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామాల్లో పశు సంతతిని పెంపొందించేందుకు ఏర్పాటు చేసిన ఈ శిబిరాలను ప్రతి పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిమ్మకూరు పరిసర ప్రాంతాల్లో 9 గ్రామాల నుంచి వచ్చి పశువులకు వైద్యసేవలు అందించారు. పశువులకు ఉచితంగా సెమెన్‌లను అందజేశారు. గర్భకోశ, జనరల్ వ్యాధులను పరిశీలించి ఉచితంగా మందులను అందజేశారు. మొత్తం 84 పశువులకు వైద్యపరీక్షలను నిర్వహించారు. ఈ శిభిరంలో గన్నవరం పశుసంవర్ధకశాఖ సీఈవో కె శ్రీనివాసరావు,విజయవాడ ఏడీ సుగుణ, పామర్రు ఏడీ శశి కుమార్‌లు పాల్గొని పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వాటికి మందులను ఉచితంగా అందజేశారు. ఈకార్యక్రమంలో పలు గ్రామాల పశువైద్యులు పీ రాధిక, పీ శ్రీకాంత్, సునీల్, ఈశ్వర్, సిబ్బంది బి.వీరరాజు, మౌనిక, నాగరాజు, సుమిత్ర, పరంజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

ఎంపీపీ కాసాని వేద సుప్రజ



పంచాయతీలకు డస్ట్‌బిన్లు అందజేస్తున్న ఎంపీపీ కాసాని వేద సుప్రజ, అధికారులు

పమిడిముక్కల: పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని ఎంపీపీ కాసాని వేద సుప్రజ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో గ్రామాల వారీగా డస్ట్‌బిన్లు ఆమె పంపిణీ చేశారు. బ్లూ కలర్ డస్ట్‌బిన్లలో పొడి, గ్రీన్ కలర్ డస్ట్‌బిన్‌లో తడి చెత్త వేసి గ్రీన్ అంబాసిడర్‌లను అందజేయాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో మురుగునీరు నిల్వ లేకుండా చూడాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. ఎంపీడీవో విఠల్‌పాల్ మాట్లాడుతూ మండలానికి 24,274 డస్ట్‌బిన్లు వచ్చాయని తెలిపారు. మండలంలోని 25 గ్రామలకు జనాభా ప్రాతిపదికన లంకపల్లికి 626, వేల్పూరుకు 212, వీరంకి- 544, తాడంకి-1420, శ్రీరంగపురానికి- 466, పెనుమత్సకు 722, ఫత్తేలంక-216, పమిడిముక్కలకు- 2214, ముళ్లపూడికి-478, మేడూరుకు - 1594, మర్రివాడకు-1044, మంటాడకు-2624, మామిళ్లపల్లికి -356, అగినపర్రుకు -732, కూడేరుకు -786, కృష్ణాపురానికి-1722, కపిలేశ్వరపురానికి-1852, ఐనపూరుకు -1194, ఐనంపూడి-624, హనుమంతపురానికి-1142, గురజాడకు -790, గోపువానిపాలెంకు-286, చోరగుడికి -1148, అమీనపురం-478, అలీనఖీపాలెంకు- 1004 చొప్పన డస్ట్ బిన్లను అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్, ఈవోఆర్డీ కె.వెంకటేశ్వరరావు, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

చిరుధ్యానాలతో ఆరోగ్యానికి మేలు

కొండిపర్రు(పామర్రు): చిరుధాన్యాలతో చేసిన ఆహార పదార్థాలను తీసుకుంటే వ్యాధి నిరోధక శక్తి పెంపొందుతుందని పెదమద్దాలి సెక్టార్ సూపర్‌వైజర్ ఎస్.విజయకుమారి అన్నారు. మండల పరిధిలోని కొండిపర్రు గ్రామంలో సచివాలయ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకాహార విలువలపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషకాహారాన్ని ప్రతి రోజు తీసుకోవాలని అన్నారు. అప్పుడు రక్త హీనత తగ్గి మంచి ఆరోగ్య వంతులుగా ఉంటారని అన్నారు. ప్రతీ రోజూ ఆహారంలో గుడ్డు పాలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు కె.వీరమ్మ, డి.నాగలక్ష్మి, డి.శైలజ, హెచ్ మల్లిక, సహాయకులు కె.సీత, డి.స్వప్న, సచివాలయ ఏఎన్ఎం, మహిళా పోలీసు, గర్భిణులు, బాలింతలు చిన్నారులు పాల్గొన్నారు.



ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలి



ముదినేపల్లి జెడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఏఎస్ రావు

ముదినేపల్లి రూరల్: పాఠశాల స్థాయిలో ఉత్తమ ఫలితాల సాధనకు ఉపాధ్యాయులు, విద్యార్థులు సమష్టి కృషి చేయాలని రిటైర్డ్ లెఫ్టినెంట్ జనరల్ ఏఎస్ రావు కోరారు. స్థానిక జెడ్పీ హైస్కూల్లో గతంలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసిన మాగంటి బాపినీడు, సువార్త దంపతుల జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు రూ.3.40 లక్షల నగదును స్థానిక బ్యాంకులో డిపాజిట్ చేశారు. దీనిపై వచ్చే వడ్డీతో ప్రతి ఏటా 6 నుంచి 10వ తరగతి వరకు ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులుగా నగదును పంపిణీ చేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయుడు వై.విజయకుమార్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ ఏడాది పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ చూపిన పాఠశాలకు చెందిన పామర్తి వివేక్‌కు ప్రథమ బహుమతిగా రూ.10 వేలు, ద్వితీయ బహుమతిగా కట్టా మెర్సీ రూత్‌కు రూ.5 వేలతో పాటు 6 నుంచి 9వ తరగతి వరకు ప్రతిభ చూపిన మరో 8 మంది విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులుగా రూ.34 వేలు అందజేశారు. కానుకొల్లు హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఎస్.మాధవకుమార్, హనుమార పేరీ న్డు, ఎస్.లీలా ప్రసాద్, జన్ను సురేష్, కే నాగేశ్వరరావు, అనిత, బాబురావు, వెంకటేశ్వరరావు, రామారావు, శేషగిరిరావు పాల్గొన్నారు.

అన్నసమారాధన

కైకలూరు: స్థానిక బైపాస్ రోడ్ ప్రారంభ గంగానమ్మ అమ్మవారి జాతర ముగిసిన సందర్భంగా బుధవారం అన్నసమారాధన నిర్వహించారు. అనవాయితీ ప్రకారం 1800 మంది భక్తులకు అన్నసమారాధన ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి అన్నసమారాధనను ప్రారంభించారు. జాతర కమిటీ సభ్యులు తుసలి పూర్ణ, గడిసికూటి నరసింహారావు, జెట్టి అంజిబాబు, ఎం.సుబ్బారావు, డి.శ్యామ్‌ప్రసాద్, కరేటి ఫణి, సీహెచ్ సాయి, పి.నాగన్న, ఎస్.మణి, నిమ్మల సాయి, పంజా నాగు, సమయం అంజిబాబు పాల్గొన్నారు.

ప్రకటన

[illegible]

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి



పమిడిముక్కలలో ఆటల పోటీలను ప్రారంభిస్తున్న హెచ్ఎం కేశవనారాయణ

పమిడిముక్కల: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని హెచ్ఎం వక్కలగడ్డ కేశవనారాయణ తెలిపారు. స్థానిక హైస్కూల్‌లో గురువారం మండల స్థాయి స్కూల్ గేమ్స్ సెలక్షన్స్ జరిగాయి. ఈ ఎంపికల్లో మండలంలోని చోరగుడి, ఐనపూరు, మేడూరు, అగినపర్రు, పమిడిముక్కల, కపిలేశ్వరపురం, తాడంకి హైస్కూల్స్ నుంచి 130 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. కబడ్డీ, వాలీబాల్ సీనియర్, జూనియర్ బాల, బాలికల విభాగంలో జట్లను ఎంపిక చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ సబ్‌జోన్ ఇన్‌చార్జి రేపల్లె శ్రీధర్, మండల ఇన్‌చార్జి నారాయణ, పీడీలు పి.రవీంద్రబాబు, వి.కుమార్, పి.వరలక్ష్మి, కె.వి.రమణ సెలక్షన్స్ నిర్వహించారు.
మొవ్వ: స్థానిక శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మండల స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలు ప్రారంభమయ్యాయి. అండర్-14, అండర్-17 విభాగాల్లో జరగనున్న ఈ పోటీలను జిల్లా కో ఆప్షన్ సభ్యులు వేమూరి పరిశుద్ధరాజు ప్రారంభించారు. తొలి రోజు ఖోఖో, వాలీబాల్, టెన్నికాయిట్, బాల్ బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్, యోగా అంశాల్లో క్రీడా పోటీలు నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం పి.శివ కోటేశ్వరరావు, పీడీ ఎం.మనోహర్, ఎంఎస్‌డీవో అప్పికట్ల రామారావు, పాఠశాలల పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు.

స్త్రీ శిశు సంక్షేమానికి ప్రభుత్వం కృషి

కైకలూరు: స్త్రీ శిశు సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని సీడీపీవో ఆనంద్ చెప్పారు. కలిదిండి మండలం పడమటిపాలెం 1, 2 అంగన్‌వాడీ సెంటర్లలో పోషకాహార మాసోత్సవం బుధవారం జరిగింది. ముఖ్య అతిథులుగా సర్పంచ్ మీనా సర్పంచ్, కలిదిండి ఏఎంసీ వైస్ చైర్మన్ పాము వీర వెంకట రవికుమార్ హాజరయ్యారు. వార్డు సభ్యులు నాగేశ్వరరావు, నాయకులు సానా రాము, కాశి, సెక్టార్ సూపర్‌వైజర్ లక్ష్మీప్రసన్న, మహిళా సంరక్షణ కార్యదర్శి కావ్య, అంగన్‌వాడీ కార్యకర్తలు మంగతాయారు, శాంతకుమారి పాల్గొన్నారు.

ధ్రువీకరణ పత్రాల అందజేత

కైకలూరు: ప్రధానమంత్రి టీబీ ముక్తి భారత్ నిక్షయ్ మిత్రాలకు ప్రశంసాపత్రాలను సీహెచ్‌సీ సూపరింటెండెంట్ డాక్టరు దుర్గాప్రసాద్ కై కలూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ)లో బుధవారం అందించారు. టీబీ వ్యాధి బారిన బాధితులకు బలవర్ధకమైన ఆహారం అవసరం. ఇటువంటి 15 మంది రోగులకు పెరిచర్ల శేషురాజు, రామరాజు, బృందావనం రవీంద్ర బాబు, వరద వసంత కుమార్, కృష్ణమోహన్, ఏవీఎం రాజులు ఆర్థికసాయంతో పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. టీబీ పూర్తి నిర్మూలన దిశగా పనిచేస్తున్నామని కైకలూరు యూనిట్‌ఎస్టీఎస్‌వినయ్ పేర్కొన్నారు.

వేతన కార్యదర్శి కుటుంబానికి సాయం

పెదపూడి(మొవ్వ): ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పెదపూడి పాల సేకరణ కేంద్రం వేతన కార్యదర్శి గొర్రుముచ్చు సుధాకర్ కుటుంబానికి యూనియన్ రూ.25 వేలు, సొసైటీ తరపున మరో రూ.25 బుధవారం అందజేశారు. కృష్ణా మిల్క్ యూనియన్ జిల్లా బోర్డు డైరెక్టర్ వేమూరి సాయి వెంకట రమణ చేతుల మీదగా ఈ చెక్కును సుధాకరరావు భార్య అన్నపూర్ణకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు వై.ప్రభాకరరావు, పామర్రు పాల శీతల కేంద్రం మేనేజరు గోపినాథ్, రూట్ సూపర్‌వైజర్ కే రమేష్‌బాబు, వేతన కార్యదర్శి రామిశెట్టి వాసులు పాల్గొన్నారు.